నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**మనీషా**
దేశంలో తొలి మహిళా ఏడీసీ (ఎయిడ్ డీ క్యాంప్)గా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన అధికారిణి మనీషా పాధి డిసెంబర్ 5న నియమితులయ్యారు. 2015 బ్యాచ్‌కు చెందిన ఆమె మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు ఏడీసీగా ఎంపికయ్యారు. దేశంలో ఎయిర్ డీ క్యాంప్‌ను గౌరవ బిరుదుగా పేర్కొంటారు. రాష్ట్రపతికి ఐదుగురు, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ చీఫ్‌లకు ముగ్గురు చొప్పున ఏడీసీలు ఉంటారు.

nipuna
Every Wednesday Free Supplement
07.
17 జనవరి 2024
పేజీలు 8

# గుడ్ల వృద్ధి రేటు 6.77 శాతం.. మాంసం 5.13 శాతం



## ప్రాథమిక జంతు సంవర్ధక గణాంకాలు-2023

- 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో పాలు, గుడ్లు, మాంసం, ఉన్ని ఉత్పత్తిలో గణనీయమైన వృద్ధికి సంబంధించిన నివేదికను తయారు చేశారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 4 ప్రధాన పశువుల ఉత్పత్తులైన పాలు, గుడ్లు, మాంసం, ఉన్ని ఉత్పత్తులను అంచనా వేయటం దీని ప్రధాన ఉద్దేశం. కేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ వృద్ధి శాఖల ఆధ్వర్యంలో బీఏహెచ్ఎస్ (ప్రాథమిక జంతు సంవర్ధక గణాంకాల నివేదిక) ఈ నివేదికను రూపొందించింది. కేంద్ర మంత్రి పురుషోత్తమ్ రూపాలా 2023, నవంబర్ 26న గువాహటిలో నివేదికను ఆవిష్కరించారు. 2022, మార్చి 1 నుంచి 2023, ఫిబ్రవరి 28 వరకు సేకరించిన యానిమల్ ఇంటిగ్రేటెడ్ శాంపిల్ సర్వే ఆధారంగా ఈ నివేదిక పశువుల రంగం పనితీరుపై రూపొందించారు.

**దేశంలో గుడ్ల ఉత్పత్తి, తలసరి గుడ్ల లభ్యత**

| సం. | గుడ్ల ఉత్పత్తి (బిలియన్లు) | తలసరి గుడ్ల లభ్యత (సంఖ్య) |
|---|---|---|
| 2016-17 | 88.14 | 68 |
| 2017-18 | 95.22 | 73 |
| 2018-19 | 103.80 | 79 |
| 2019-20 | 114.38 | 86 |
| 2020-21 | 122.05 | 90 |
| 2021-22 | 129.60 | 95 |
| 2022-23 | 138.38 | 101 |

**ప్రధానాంశాలు**

**పాల ఉత్పత్తి**

- సంవత్సరానికి పాల ఉత్పత్తి 3.8% పెరిగింది. 2022-23లో 230.58 మిలియన్ల టన్నులకు చేరుకుంది.
- దేశంలో ఉత్పత్తి అవుతున్న పాల వాటాలో ఉత్తరప్రదేశ్ (15.7%), ఆ తర్వాత రాజస్థాన్ (14.4%), మధ్యప్రదేశ్ (8.73%), గుజరాత్ (7.49%), ఆంధ్రప్రదేశ్ (6.70%) తర్వాతి స్థానాల్లో నిలిచాయి. తెలంగాణ రాష్ట్రం దేశ పాల ఉత్పత్తిలో 2.54% వాటాతో 13వ స్థానంలో ఉన్నది.
- పాల ఉత్పత్తిలో అత్యధికంగా వార్షిక వృద్ధి సాధించిన రాష్ట్రం కర్ణాటక (8.76%), ఆ తర్వాతి స్థానాల్లో పశ్చిమబెంగాల్ (8.65), ఉత్తరప్రదేశ్ (6.99%) ఉన్నాయి.
- ప్రపంచంలో అత్యధికంగా పాలను ఉత్పత్తి చేసేది భారతదేశం. దేశంలో తలసరి పాల లభ్యత 459 గ్రాములు.
- దేశంలో అత్యధికంగా పాల తలసరి లభ్యత పంజాబ్‌లో 1,283 గ్రాములుంటే తెలంగాణలో తలసరి పాల లభ్యత 423 గ్రాములతో 13వ స్థానంలో ఉన్నది. జాతీయ తలసరి పాల లభ్యత కంటే తెలంగాణ దిగువన ఉన్నది.

| సం. | పాల ఉత్పత్తి టన్నులు) | వార్షిక వృద్ధి | తలసరి లభ్యత (మిలియన్ (గ్రాముల్లో) |
|---|---|---|---|
| 2016-17 | 165.40 | 6.38% | 351 |
| 2017-18 | 176.35 | 6.62% | 370 |
| 2018-19 | 187.75 | 6.47% | 390 |
| 2019-20 | 198.44 | 5.69% | 406 |
| 2020-21 | 209.96 | 5.81% | 427 |
| 2021-22 | 222.07 | 5.77% | 446 |
| 2022-23 | 230.58 | 3.83% | 459 |

**గుడ్ల ఉత్పత్తి**

- ప్రపంచంలో గుడ్ల ఉత్పత్తిలో భారత్ 3వ స్థానంలో ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో గుడ్ల ఉత్పత్తిలో 6.77% వార్షిక వృద్ధిని సాధించింది. ఆర్థిక సంవత్సరంలో 138.38 బిలియన్ల గుడ్లు ఉత్పత్తి చేసింది. దేశంలో తలసరి గుడ్ల లభ్యత సంవత్సరానికి 101.
- దేశంలో ఉత్పత్తి అయ్యే గుడ్లలో అత్యధికంగా ఉత్పత్తి చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ (20.1%). ఆ తర్వాతి స్థానాల్లో తమిళనాడు (15.58%), తెలంగాణ (12.77%), పశ్చిమబెంగాల్ (9.94%), కర్ణాటక (6.51%)లు నిలిచాయి.
- గుడ్ల ఉత్పత్తిలో అత్యధికంగా వార్షిక వృద్ధిని సాధించిన రాష్ట్రం పశ్చిమబెంగాల్ (20. 1%). ఆ తర్వాతి స్థానాల్లో సిక్కిం (18. 93%), ఉత్తరప్రదేశ్ (12.80%) ఉన్నాయి.

**2022-23లో గుడ్ల ఉత్పత్తిలో వివిధ రాష్ట్రాల్లో వార్షిక వృద్ధి**

| రాష్ట్రం | వార్షిక వృద్ధి |
|---|---|
| పశ్చిమ బెంగాల్ | 20.10 % |
| సిక్కిం | 18.93% |
| ఉత్తరప్రదేశ్ | 12.80% |
| ఒడిశా | 10.79% |
| మధ్యప్రదేశ్ | 9.48% |
| కర్ణాటక | 9.01% |
| ఛత్తీస్‌గఢ్ | 8.79% |
| బిహార్ | 6.78% |
| తెలంగాణ | 6.00% |
| మణిపూర్ | 5.86% |

**2022-23లో సంవత్సరానికి తలసరి గుడ్ల వినియోగంలో వివిధ రాష్ట్రాల స్థానం**

| క్ర.సం. | రాష్ట్రం | తలసరి వినియోగం (సంవత్సరానికి) |
|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | 526 |
| 2 | తెలంగాణ | 466 |
| 3 | తమిళనాడు | 281 |
| 4. | హర్యానా | 274 |
| 5. | అండమాన్ నికోబార్ | 273 |
| 6. | పంజాబ్ | 205 |
| 7. | పశ్చిమబెంగాల్ | 139 |
| 8. | కర్ణాటక | 134 |
| 9. | లక్షదీవులు | 106 |
| 10. | త్రిపుర | 80 |

**మాంసం**

- మాంసం ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశం 8వ స్థానంలో ఉంది.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో మాంసం ఉత్పత్తిలో 5.13% వార్షిక వృద్ధిని సాధించాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో 9.77 మిలియన్ టన్నుల మాంసం ఉత్పత్తి అయింది.
- దేశంలో ఉత్పత్తి అయిన మాంసంలో ఉత్తరప్రదేశ్ వాటా (12.2%), ఆ తర్వాత స్థానాల్లో పశ్చిమ బెంగాల్ (11.9%), మహారాష్ట్ర (11.5%), ఆంధ్రప్రదేశ్ (11.2%), తెలంగాణ (11.06%) ఉన్నాయి.
- మాంసం ఉత్పత్తిలో అత్యధిక వార్షిక వృద్ధిని సిక్కిం (63%) సాధించింది.
- ఆ తర్వాత స్థానంలో మేఘాలయ (38.34%), గోవా (22.89%) ఉన్నాయి.

| సం. | మాంసం ఉత్పత్తి (మిలియన్ టన్నుల్లో) | తలసరి లభ్యత సంవత్సరానికి (కేజీల్లో) |
|---|---|---|
| 2016-17 | 7.39 | 5.72 |
| 2017-18 | 7.66 | 5.86 |
| 2018-19 | 8.11 | 6.15 |
| 2019-20 | 8.60 | 6.45 |
| 2020-21 | 8.80 | 6.52 |
| 2021-22 | 9.29 | 6.82 |
| 2022-23 | 9.77 | 7.10 |

**2022-23 ఆర్థిక సంవత్సరంలో వివిధ జంతువుల నుంచి లభిస్తున్న మాంసం**

| | | | | |
|---|---|---|---|---|
| 1. పౌల్ట్రీ | 51.14% | 2. | బర్రెలు | 17.61% |
| 3. మేకలు | 14.47% | 4. | గొర్రెలు | 10.51% |
| 5. పందులు | 3.85% | 6. | పశువులు | 2.43% |

- **2022-23లో సంవత్సరంలో మాంసం ఉత్పత్తిలో ప్రధాన రాష్ట్రాల వాటా**

| రాష్ట్రం | దేశ ఉత్పత్తిలో వాటా | | |
|---|---|---|---|
| ఉత్తరప్రదేశ్ | 12.20% | పశ్చిమబెంగాల్ | 11.93% |
| మహారాష్ట్ర | 11.50% | ఆంధ్రప్రదేశ్ | 11.20% |
| తెలంగాణ | 11.06% | తమిళనాడు | 7.21% |
| హర్యానా | 6.81% | కేరళ | 4.84% |
| కర్ణాటక | 4.44% | బిహార్ | 4.06% |

| రాష్ట్రం | దేశ ఉత్పత్తిలో వాటా | | |
|---|---|---|---|
| ఉత్తరప్రదేశ్ | 12.20% | పశ్చిమబెంగాల్ | 11.93% |
| మహారాష్ట్ర | 11.50% | ఆంధ్రప్రదేశ్ | 11.20% |
| తెలంగాణ | 11.06% | తమిళనాడు | 7.21% |
| హర్యానా | 6.81% | కేరళ | 4.84% |
| కర్ణాటక | 4.44% | బిహార్ | 4.06% |

**ఉన్ని ఉత్పత్తి**

- ఉన్ని ఉత్పత్తి గత ఐదేళ్లలో 16.8% రుణాత్మక వృద్ధిరేటును నమోదు చేసింది.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో 33.61 మిలియన్ టన్నుల ఉన్నిని ఉత్పత్తి చేసింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2.1 శాతం వార్షిక వృద్ధి రేటును నమోదు చేసింది.

| సం. | ఉన్ని ఉత్పత్తి (మిలియన్ కేజీలు) | వార్షిక వృద్ధి |
|---|---|---|
| 2016-17 | 43.54 | 0.08% |
| 2017-18 | 41.46 | 4.78% |
| 2018-19 | 40.42 | 2.51% |
| 2019-20 | 36.76 | 9.05% |
| 2020-21 | 36.93 | 0.46% |
| 2021-22 | 32.92 | 10.87% |
| 2022-23 | 33.61 | 2.12% |

**ఉన్ని ఉత్పత్తిలో జాతుల వారీగా వాటా**

| | |
|---|---|
| ఈవ్స్ | 72.17% |
| రామ్/వెదర్ | 13.92% |
| లాంబ్ | 13.91% |

- 2022-23లో ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల ఉన్ని ఉత్పత్తిలో వార్షిక వృద్ధి

| క్ర. సం. | రాష్ట్రం | తలసరి వినియోగం (సంవత్సరానికి) |
|---|---|---|
| 1 | అరుణాచల్ ప్రదేశ్ | 35.75% |
| 2 | రాజస్థాన్ | 6.06% |
| 3 | జార్ఖండ్ | 2.36% |
| 4. | పంజాబ్ | 2.25% |
| 5. | బిహార్ | 2.05% |
| 6. | ఉత్తరాఖండ్ | 1.92% |
| 7. | ఉత్తరప్రదేశ్ | 0.49% |
| 8. | మహారాష్ట్ర | 0.43% |
| 9. | హిమాచల్ ప్రదేశ్ | 0.14% |
| 10. | పశ్చిమబెంగాల్ | 0.04% |

ఆధారం : Basic Animal Husbandry Statistics-2023

అనంతారపు కృష్ణయ్య,
డైరెక్టర్,
శ్రీసాయి కోచింగ్ సెంటర్,
కోదాడ,
9948750605

